జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 19 | అక్టోబర్ | 2024 | పేజీలు : 5

## ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి
### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



# ఇందిరమ్మ కమిటీలలో గందరగోళం...?

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వర్సెస్ వొడితల ప్రణవ్
### అధికారులకు అందిన రెండు పార్టీల ఇందిరమ్మ కమిటీ లిస్టులు
### ఎవరి లిస్టు ఫైనల్ అవుతుందో అని కార్యకర్తల్లో ఉత్కంఠ



**జమ్మికుంట, అక్టోబర్18( ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో ఇస్తామని చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు రాజకీయాలకు అతీతంగా అర్హులైన సామాన్యులకు దక్కడంపై ఆదిలోనే అనుమానాలు మొదలయ్యాయి. లబ్ధిదారుల ఎంపికలో కీలకమంటూ ప్రభుత్వం చెప్తున్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ఏర్పాటు లో హుజురాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ కమిటీలలో గందరగోళం మొదలైంది..గ్రామ కమిటీల్లో కీలకమైన చైర్మన్, కన్వీనర్లుగా అధికారులు ఉండగా.. వారికి తెలియకుండానే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఎవరికి వారే

మిగతా2లో..



నవజాత శిశువు మృతదేహంపై
# వీడని మిస్టరీ
### దవఖానలో డిసిహెచ్ విచారణ



**హుజురాబాద్, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి**

హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి బాత్రూంలో గురువారం రాత్రి లభ్యమైన నవజాత శిశువు మృతదేహం సంఘటనపై మిస్టరీ నేటికీ వీడలేదు. ఈ విషయం పై శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారులు దావకారణం సందర్శించి విచారణ జరిపారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రాత్రి ఎమర్జెన్సీ వార్డు పక్కన ఉన్న బాత్రూంలో నవజాత శిశువు మృతదేహం లభ్యమయింది విధితమే. మృతదేహం ఉన్న విషయాన్ని బాత్రూం వెళ్లిన మహిళలు చూసి డ్యూటీ డాక్టర్ రమేష్ కు ఫిర్యాదు చేయడంతో ఆయన సూపర్టెండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డికి, ఆర్ఎంఓ సుధాకర్ రావులతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆసుపత్రికి వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించి సిసి ఫుటేజ్ లను స్వాధీనం చేసుకున్నారు. వీటి ఆధారంగానే విచారణ జరుపుతున్నామని. త్వరలోనే అసలు విషయం

మిగతా2లో..

# కళాభారతిని అత్యుత్తమంగా ఆధునీకరిస్తాం..



**తెలంగాణలోనే మంచి కళాభారతిగా తీర్చిదిద్దుతాం..**
**ఆధునిక వసతులు కల్పిస్తాం..**
**అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..**

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

కళాకారులకు పుట్టినిల్లు అయిన కళాభారతిని మెరుగైన వసతులు కల్పించి ఆధునీకరిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. అన్ని అన్ని హంగులతో అత్యుత్తమ వసతులు కల్పిస్తామని వెల్లడించారు.

మిగతా2లో..

పత్తి కొనుగోలులో బయటపడ్డ
# ఘరానా మోసం
### కీ రిమోట్ తొ బరువు మేనేజ్



హుజూరాబాద్,అక్టోబర్ 18,ప్రజాజ్యోతి హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వంగపల్లిలో పత్తి కొనుగోలు, రైతులకు టోకరా చేసినట్లుకమలాపూర్ సీఐ హరికృష్ణ తెలిపారు. వివరాల్లోకి వెళితే అంబాలకు చెందిన గండ్ర రాజకుమార్, పంగిడిపల్లి సానబోయిన అశోకులు రైతుల ఇంటి వద్దకే వచ్చి పత్తి కొనుగోలు వ్యాపారం చేస్తారు. ఈ క్రమంలో శుక్రవారం తూకం వేస్తుండగా గమనించిన రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కీ రిమోట్ ద్వారా బరువును మేనేజ్ చేస్తూ... సుమారు 10 కిలోల వ్యత్యాసంతో రైతులను మోసం చేస్తున్నారని గుర్తించినట్లు తెలిపారు. పై వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

### నవజాత శిశువు మృతదేహంపై

# వీడని మిస్టరీ



బయట పెడతామని పోలీసులు తెలుపుతుండగా.. దావఖాన సిబ్బంది హస్తముందో ఏమోనని భయాందోళనకు పలువురు గురవుతున్నారు.

శిశువు మృతదేహం లభ్యం పై వైద్యాధికారుల విచారణ.

గురువారం రాత్రి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నవజాత శిశువు మృతదేహం లభ్యం కావడంపై శుక్రవారం డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ చంద్రశేఖర్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందు, సూపర్టెండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి ఆసుపత్రిలోని వైద్యులను, సిబ్బందిని, అధికారులను విచారణ జరిపారు. వారి విచారణలో స్పష్టమైన విషయం బయటపడక పోవడంతో పోలీసులకు సిసి ఫుటేజ్ తో ఫిర్యాదు చేశారు. పోలీసుల సమగ్ర విచారణలో నిజానిజాలు త్వరలోనే వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

రెండు రోజులుగా వీడని మిస్టరీ

హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో మరుగుదొడ్డిలో నవజాత శిశువు మృతదేహం లభ్యం కావడంపై రెండు రోజులు గడిచిన మిస్టరీ విడలేదు. తమకు ఈ సంఘటనతో ఎలాంటి సంబంధం లేదని ఆసుపత్రి వర్గాలు పేర్కొంటుండగా, బయటి నుండి వచ్చి ఆసుపత్రిలో మృతదేహాన్ని వేసే అవసరం ఎవరికి ఉంటుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రిని బదనాం చేయడానికి కొంత మంది ప్రయత్నం చేస్తున్నారని వైద్యులంటుండగా.. ఆసుపత్రిలో సరైన నిర్వహణ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆస్పత్రిలో సీసీ కెమెరాలు ఉండగా.. కొన్ని పని చేస్తుండగా... మరికొన్ని పని చయడం లేదని.... అందుకే దీనిని ఆసరగా తీసుకొని, బయట నుండి వచ్చి ఆసుపత్రిలో మృతదేహాన్ని వేసి ఉంటారని ఆస్పత్రి వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే బయట నుండి వేస్తే వెంటనే దానిని క్షణాల్లో గుర్తించే అవకాశం ఉంటుంది. అయినప్పటికీ మృతదేహాన్ని బయట నుండి తెచ్చి ఆసుపత్రి వాష్ రూమ్ లో వేసే ధైర్యం ఎవరికి ఉంటుంది అన్న ప్రశ్నకు జవాబు దొరకడం లేదు. ఈ వ్యవహారంలో ఆసుపత్రిలోని కొంత మంది వ్యక్తుల ప్రమేయం ఉందని బయట ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా ఆస్పత్రి నిర్వాహకుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుండగా.. పోలీసుల సమగ్ర విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఇందిరమ్మ కమిటీలలో గందరగోళం...?

తమ అనుచరులతో కమిటీ సభ్యులను ఎంపిక చేస్తుండడం ఆందోళన కలిగిస్తున్నది... దీనితో హుజురాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు వ్యవహారం రాజకీయ వేడిని రాజేస్తోంది. గ్రామాల్లో కమిటీల ఏర్పాటు విషయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు మధ్య వార్ మొదలైంది.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలపై ఇరువురు నాయకులు ఆయా గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేసి అధికారులకు అప్పగించడం నియోజకవర్గంలో చర్చ నీయాంశంగా మారింది... ఈ కమిటీల వివరాలను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జిల్లా కలెక్టర్ పమేలాసత్పతికి అందజేయగా, కాంగ్రెస్ నాయకులు ఏర్పాటుచేసిన ఇందిరమ్మ కమిటీల వివరాలను ఆయా మండలాల ఎంపీడీవోలు, మున్సిపాలిటీ లోని మున్సిపల్ కమిషనర్ కి అందజేసినట్లు సమాచారం. దీంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తమ నాయకుడు ఇచ్చిన ఇందిరమ్మ కమిటీ ఫైనల్ అవుతుందని ఎవరి ధీమా మా వారే వ్యక్తం చేస్తున్నారు.. ఇదే విషయమై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి కాంగ్రెస్ నాయకులు తీసుకెళ్లగా ఎట్టి పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇచ్చిన ఇందిరమ్మ కమిటీ లిస్ట్ రద్దు చేసి, ఇందిరమ్మ ఇండ్లను కేటాయించే క్రమంలో అసలైన అర్హులైన నిరుపేద కుటుంబాలకి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని దానికోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో తయారు చేసిన ఇందిరమ్మ కమిటీ లిస్టు నే ఫైనల్ చేయాలని అధికారులతో చర్చించినట్టుగా విశ్వసనీయ సమాచారం....

# గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర కీలకం

### – ఏపిఏ జీఎం కే. వెంకటేశ్వర్లు

రామగిరి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):

అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో విధులు నిర్వహిస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లకు పన్నెండు రోజులపాటు 15 మందికి స్థానిక ఎం.వి.టి.సి.లో నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర కీలకమని, కావున వారి బాధ్యతలను తెలుసుకొని విధులు నిర్వహించాలన్నారు. గనిలో వివిధ పని ప్రదేశాలను నిర్ణీత సమయాలలో తనిఖీ చేసి ప్రమాద అవకాశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అంతేకాకుండా సహచర ఉద్యోగులకు భద్రత పట్ల సరైన అవగాహన కల్పిస్తూ, భద్రతతో కూడిన విధులు నిర్వహించేలా వారిని ప్రోత్సహించాలన్నారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, ఉత్పత్తి వ్యయం తగ్గించడానికి సూపర్ వైజర్లు కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణా తరగతులలో భాగంగా మైన్స్ చట్టాలను అనుసరించి తీసుకోవాల్సిన చర్యలు, గనులలో భద్రతా పరికరాల వినియోగం, భద్రతపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మల్లన్న, ఎస్.ఇ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# కళాభారతిని అత్యుత్తమంగా ఆధునీకరిస్తాం..

శుక్రవారం సాయంత్రం కరీంనగర్లోని కళాభారతిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ కళాభారతి అనేక ఏళ్లుగా కలలకు కళాకారులకు సేవలందిస్తూ వస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ కళాభారతిగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కృషి చేస్తామని వెల్లడించారు. అనేక సంవత్సరాల నుంచి కళాకారులకు దోహదపడుతున్న కళాభారతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. క్రీడలు, సాంస్కృతిక రంగంలో కళాకారు లకు కళాభారతి విశేషమైన సేవలందిస్తుందని గుర్తు చేశారు. కళాభారతిలో సీటింగ్, విద్యుత్తు గ్రీన్ రూమ్, లైటింగ్ వ్యవస్థ తో పాటు టెక్నికల్ అంశాల కల్పనకు ప్రత్యేక నిపుణులతో చర్చించి ఆధునీకరిస్తామని కలెక్టర్ వెల్లడించారు. అన్ని రకాలుగా ఆధునికరించేందుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించాలని అధికారులను ఆదేశించారు. అతి త్వరలోనే కళాభారతిని రాష్ట్రంలోనే అత్యుత్తమ కళాభారతిగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. అధికారులు సమన్వయం తో పని చేయాలి అని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజా జ్యోతి: జగిత్యాల్ ,అక్టోబర్ 18

శుక్రవారం రోజున రాయికల్ మండలంలోని ప్రభుత్వ భూములను కలెక్టర్ జగిత్యాల ఆర్డీఓతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, రాయికల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాల కు అలవాటు పడి జీవితాలను ఖరాబ్ చేసుకోవద్దు..

### సీ.ఐ రాజు, ఎస్సై జి. నరేష్..

ముత్తారం అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) మండలంలోని దర్యాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించిన మంథని సీఐ రాజు మాట్లాడుతూ... రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా యువత పనిచేయాలని కోరారు. నేటి తరంలో విద్యార్థులు సరదాలు, సెల్ఫోన్లకు,మందుకు డ్రగ్స్ కు అలవాటై తమ విలువైన జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థిని దశలో చెడు స్నేహాలతో సిగరెట్టు, మందుకు అలవాటు పడి మత్తుపదార్థాలపై బానిసలవుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పిల్లలు చదువులో వెనుకబడడం,పరీక్షలు సరిగా రాయకపోవడం,ఒంటరిగా ఉండడం,ప్రవర్తనలో మార్పులను గమనిస్తూఉండాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నేర్పిన విద్యాబుద్ధులతో, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మీకు తెలియని ఏదైనా ఫోన్ నెంబర్ నుండి కాల్స్ కానీ మెసేజ్ కానీ మిమ్మల్ని ఏమైనా ప్రలోభాలకు గురిచేసిన వెంటనే1930 నెంబర్ కు కాల్ చేసి పోలీసు వారి సహాయం పొందాలని మరియు వాట్సాప్ డీపీలో తమ ఫోటోలు పెట్టుకోకూడదని వాటి వల్ల జరిగే అనర్థాలు గురించి వివరించడమైనది. ఎవరైనా ఆకతాయిలు మీ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మరియు కళాశాల చుట్టుపక్కఆవరణలో ఎవరైనా మద్యం సేవించినట్లయితే వెంటనే 100 కాల్ చేసి సమాచారం అందించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపతి నరేష్, కానిస్టేబుల్ రమేష్, హెూంగార్డ్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసిన సిసిఐ బ్రాంచ్ మేనేజర్

**సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులు పత్తిని అమ్ముకోవాలి**
**దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దు**
**సీసీఐ బ్రాంచ్ మేనేజర్ అర్జున్ ఎస్ దావే**






**జమ్మికుంట, అక్టోబర్18( ప్రజాజ్యోతి):**
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి పరిధిలో సీసీఐ కి నోటిఫైడ్ చేసి కేటాయించన జిన్నింగ్ మిల్లులను శుక్రవారం వరంగల్ సీసీఐ బ్రాంచ్ మేనేజర్ అర్జున్ ఎస్ దావే, జమ్మికుంట సీసీఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్ కలిసి జిన్నింగ్ మిల్లులను సందర్శించారు.. ఈ సందర్భంగా జిన్నింగ్ మిల్లుల యందు వెబ్రిడ్జి, ఫైర్ ఫైటింగ్ ఈక్వప్ మెంట్, ఇన్సూరెన్స్, అన్నీ సక్రమంగా ఉన్నాయా అని తనిఖీ చేసి సంబంధిత మిల్లులలో మార్కెటింగ్ శాఖ వారిచే సాఫ్ట్ వెర్ ఇన్స్టాల్లేషన్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చే ఏడు జిన్నింగ్ మిల్లులు నోటిఫైడ్ చేశారా అని పర్శిలించారు.. ఈ సందర్భంగా సీసీఐ బ్రాంచ్ మేనేజర్ అర్జున్ ఎస్ దావే మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని ఇంటి వద్దనే ఎండ బెట్టి, శుభ్రపరిచి తేమ శాతం 8% నుండి 12% వచ్చే విధంగా ఉండాలి అని సూచించారు...సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తి తీసుక వచ్చే రైతులు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా దార్ పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ తో అనుసంధానం చేసిన బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ తో అనుసంధానం ఉన్న సెల్ ని ఓటీపీ కోసం తప్పకుండ తీసుకొని రావాలని కోరారు..అతి త్వరలో సీసీఐ సెంటర్ కొనుగోలు కేంద్రాలని ప్రారంభిస్తామని తెలిపారు.. వారి వెంట మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం జిన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు..

# క్రీడల్లో రాణించినప్పుడే ఏకాగ్రత,పట్టుదల పెంపొందుతాయి

## ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ

**సుల్తానాబాద్,అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి):**
క్రీడల్లో రాణించినప్పుడే ఏకాగ్రత,పట్టుదల పెంపొందుతాయని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన 68 వ పాఠశాలల పెద్దపల్లి జిల్లా స్థాయి అండర్ 14, 17 బాల బాలికల వాలీబాల్ క్రీడా పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించినప్పుడే చదువులో ఏకాగ్రత పట్టుదల పెంపొందుతాయని, పెద్దపల్లి జిల్లా స్థాయి వాలీబాల్ అండర్ 14 బాలికల విభాగంలో డి ప్రియదర్శిని, కే లాస్య, ఖుషి, 14 సంవత్సరాల బాలుర విభాగంలో ఏ అద్వైత్, ఎం అక్షిత్, సుశాంత్, 17 సంవత్సరాల విభాగంలో నిఖిల్, లిఖిత మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా




ఉందని, క్రీడల వల్ల శరీరానికి కావలసిన వ్యాయామం, ఆరోగ్యం దృఢంగా ఏర్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘటనపై ప్రయివేటు ఆసుపత్రుల పై అనుమానం కలుగుతోంది

## ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్లంకదాసరి కళ్యాణ్

**హుజురాబాద్, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి**
హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో గురువారం జరిగిన ఘటనలో ఎనిమిది నెలల పసి పిండం ఎమర్జెన్సీ వార్డులోని బాత్రూమ్ లో ఎనిమిది నెలల మృత అడ శిశువును వదిలేసి వెల్లడం వెనకాల ప్రయివేటు ఆసుపత్రుల ప్రమేయం ఉన్నట్లుగా శుక్రవారం ఒక ప్రకటనలో ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్ అనుమానం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్యూటీలో ఉన్న డాక్టర్లకు తెలియకుండా అదేవిధంగా అసుపత్రిలో ఎలాంటి ఒపి నమోదు చేసుకోకుండా సిసి కెమెరాల నిఘాలో కూడా ఇంతటి ఘటన జరిగిందంటే ఇది తప్పకుండా ఏదో రాజకీయ కుట్రనా.? లేదా ప్రయివేటు అసుపత్రులు డబ్బులు దండుకొవడానికి ప్రభుత్వ ఆసుపత్రి పై బురద జల్లే కుట్రనా..? అనేది తేలియకుండా ఉందని అన్నారు. మొన్న గర్భిణీ స్త్రీల ప్రసవ వేధన మరవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అనేది అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే డాక్టర్లు అందరూ కూడా హుజురాబాద్ నియెజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంటలో ప్రయివేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్నవారే కావడం గమనార్హం. తక్షణమే సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు ఏరియా అసుపత్రిలో హుజురాబాద్, జమ్మికుంటలోని స్త్రీల వైద్య నిపుణుల అసుపత్రిలో సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. చుట్టుపక్కల వంద ఊర్ల ప్రజలకు ప్రభుత్వ అసుపత్రిపై నమ్మకం పోకుండా చూడాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వీణవంక అక్టోబర్ 18: (ప్రజాజ్యోతి)**
వీణవంక మండలం, మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కర్రే దేవరాజు %దీ=ూ% మాజీ గ్రామ శాఖఅధ్యక్షులు,యాదవ సంఘం మాజీ అధ్యక్షులు అనారోగ్యంతో మృతి చెందిన జరిగింది. విషయం తెలుసుకున్న మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి దేవరాజు భౌతిక కాయాన్ని సందర్శించి,నివాళులు అర్పించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతుగా 10000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు.మృతుడికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.అంత్యక్రియలు పూర్తయ్యే వరకు దగ్గరుండి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గోనెల పెద్దులు,గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి,కోశాధికారి పూదరి రమేష్,దూలం నరేష్ ,వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా,%వీణ% షాబొద్దీన్ , తదితరులు అంత్యక్రియలో పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలి

**తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గెజిటెడ్ టీచర్ పెన్షనర్లు కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**



**జమ్మికుంట, అక్టోబర్ 18,ప్రజాజ్యోతి**
గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లకు సంబంధించిన అనేక రకాల సమస్యలను తెలంగాణ రాష్ట్రంలో మా ప్రభుత్వం వచ్చినట్లయితే ఆ సమస్యల పరిష్కారం కొరకు మా వంతు కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలుపరచాలని తెలంగాణ ఉద్యోగుల గజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గజిటెడ్ టీచర్స్ పెన్షనర్లు కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వవలసిన 5 డిఎ లో కొత్త పిఆర్సి అన్ని ప్రైవేటు హాస్పటల్లో ట్రీట్మెంట్ పొందడానికి ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు అన్ని రకాల వైద్యం పొందడానికి తెలంగాణ ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డును మంజూరు చేసి దాని ద్వారా అన్ని ప్రైవేట్ హాస్పిటల్లో అన్ని రకాల వైద్యం పొందడానికి అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారిలకు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశామన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అనేక రకాల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరుతూ జిపిఎఫ్ సలండర్ లీవ్, మెడికల్ బిల్స్, పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అనేక రకాల బిల్లులన్నిటిని వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కోరామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని రాష్ట్రంలో కొనసాగించాలని తెలంగాణ ఉద్యోగుల గజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గెజిటెడ్ టీచర్స్ పెన్షనర్ల కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశామన్నారు.

# పద్మశాలి దసరా మేళాలను విజయవంతం చేయండి

**పెద్దపల్లి జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య**

**సుల్తానాబాద్, అక్టోబర్18( ప్రజా జ్యోతి):**
ఈ నెల 20న హైదరాబాదులో నిర్వహించే పద్మశాలి దసరా మేళా ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని పద్మశాలి సేవా సంఘం జిల్లా అడాక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్ ఎల్బీనగర్ లో నిర్వహించే దసరా మేళ పోస్టర్లును స్థానిక పద్మశాలి సంఘం నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలీల అందరిని ఏకతాటి పైకి తీసుకువచ్చి రానున్న రోజుల్లో పద్మశాలీలు అన్ని రంగాలలో రాణించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలీల ను ఒకే వేదిక పైకి తీసుకువచ్చి అలై బలై ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని, పున్న గణేష్ నేత, ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, దసరా మేలా చైర్మన్ కౌకుంట్ల రవితేజ, ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలు ఆదివారం అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ప్రతి ఒక్క పద్మశాలి ని చైతన్య పరిచేందుకే ఈ వేదిక కార్యక్రమమని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం జిల్లా అడక్ కమిటీ మెంబర్ పెగడ చందు, పద్మశాలి నేతలు కొండ సత్యనారాయణ, పెగడ పరుశ రాములు, కామణి రాజేంద్రప్రసాద్, వలస భాస్కర్, సతీష్, పెగడ ఐలయ్య, ఇప్పకాయల నారాయణ, గుడ్ల సత్యనారాయణ, నల్ల రాజేశం, దూడం సతీష్, వెంగళ అంజయ్య, లతోపాటు పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ



**వీణవంక అక్టోబర్ 18: (ప్రజాజ్యోతి)**

వీణవంక మండల పరిధిలో మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్త ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్రే దేవరాజ్ అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలియగానే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుకరవారం పార్థివ దేహము వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబాన్ని పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అలాగే గ్రామంలో వివిధ కారణంతో మృతి చెందిన కుటుంబాలను ప్రారంభించారు. వీరి వెంట ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి,సమ్మిరెడ్డి,వెంకటేష్, బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ సార్వత్రిక దూరవిద్య ప్రవేశాల గడువు పెంపు

### అక్టోబర్ 30 వరకు పోడగింపు: ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్



**జమ్మికుంట, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి):**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం దూరవిద్య లో బిఏ, బికాం,బిఎస్సీ కోర్సుల అడ్మిషన్లకు దరఖాస్తు గడువును అక్టోబర్ 30 వరకు పోడగించినట్లు ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్, కోఆర్డినేటరీ డాక్టర్ కె. రాజేంద్రం ఒక ప్రకటన లో తెలిపారు. దూరవిద్య లో ద్వితీయ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజులు గడువులోపు ఆన్ లైన్ చెల్లింపు చేసుకోవాలని తెలిపారు.. ప్రవేశాలకు సంబంధించిన సమాచారం కోసం 7382929775 నంబర్ ని కానీ ప్రభుతో డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కి నేరుగా వచ్చి సంప్రదించాలని సూచించారు...

## ఖని లో ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం నేడు

**గోదావరిఖని , అక్టోబర్ 18(ప్రజాజ్యోతి)**

గోదావరిఖని ఆర్. సి. ఓ. ఏ క్లబ్ లో శనివారం ఉదయం గంటలు 10 నుంచి సాయంత్రం గంటలు 6 వరకు ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు సింగరేణి ఆర్జీవన్ అధికార ప్రతినిధి డి. కిరణ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి సేవా సమితి ఆర్జీ-1 ఏరియా,మాత రీసెర్చి ఇనిస్టూట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిబిరంలో ఆయుర్వేద వైద్య నిపుణులు డా. విశ్వనాథ మహర్శి ఇంగ్లీష్ మందులచే తగ్గని వ్యాధులు,వివిధ ఆనారోగ్య సమస్యలు,చర్మ వ్యాధులు,మోకాళ్ళ నొప్పులు,గుండె దడ,బిపి,షుగర్,థైరాయిడ్,మల బద్ధకం,అజీర్ణం,పక్షవాతం,అస్తమా,స్త్రీలకు సంబంధించిన వ్యాధుల నివారణ కోసం వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇతర వివరాల కోసం 98495 74706 సెల్ నెం లో సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని సింగరేణి ఉద్యోగస్తులు,వారి కుటుంబ సభ్యులు,పారిశ్రామిక ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**జమ్మికుంట, అక్టోబర్18( ప్రజాజ్యోతి):**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ తో పాటు మాచనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం 5గంటల వరకు మరమ్మతులు చేస్తున్నందువల్ల విద్యుత్ సరఫరా కి అంతరాయం కలుగుతుందని హుజురాబాద్ ఏ డి ఈ రాజేందర్ ప్రకటన లో తెలిపారు..దీనిలో భాగంగా కొత్తపల్లి, ధర్మారం,రామన్నపల్లి , మడిపల్లి, ఇల్లందకుంట,మోతుకులగూడెం, జమ్మికుంట ఇండస్ట్రియల్ నుండి బస్టాండ్ వరకు, మాచనపల్లి,ఇందిరానగర్,శాలపల్లి గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఏ డి ఈ రాజేందర్ కోరారు..

# ఇందిరా మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగించుకోవాలి

### ఇందిరా మహిళా శక్తి పథకం తో మహిళలు ఆర్థికంగా ఎదగాలి
### జమ్మికుంట లో ఇందిరా మహిళా క్యాంటీన్ ప్రారంభం
### మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వరూప రాణి





**జమ్మికుంట, అక్టోబర్18( ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం తో మహిళలు ఆర్థికంగా ఎదగాలని తమ కుటుంబాలని బలోపేతం చేసుకోవాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వరూప రాణి కొరారు..జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్ లో మహిళ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన స్టార్ ఫుడ్ ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ శుక్రవారం వారు జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశని స్వప్న - కోటితో కలిసి ప్రారంభోత్సవం చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. దీని ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి సొంత గా ఉపాధి పొందవచ్చని సొంతంగా వ్యాపారం చెయ్యవచ్చు అని అన్నారు.. నైపుణ్యం ఉన్నా.. ఆర్థిక పరిస్థితులు సహకరించక ఇంటికే పరిమితమైన గ్రామీణ ప్రాంత మహిళలకు అవకాశాలు అందించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపటిందన్నారు.....మహిళల స్వయం ఉపాధికి బాటలు వేయడంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకునేందుకు 12 రకాల యూనిట్స్ ఇస్తుందన్నారు....ఇందులో పాడి పశువులు, మీ %-% సేవా కేంద్రాలు, సోషల్ మొబిలైజేషన్, కుటీర పరిశ్రమలు, ఆహార శుద్ధి కేంద్రాలు, పౌల్ట్రీ యూనిట్లు, పౌల్ట్రీ మదర్ యూనిట్లు, మిల్క్ పార్లర్లు, అమ్మ క్యాంటీన్లు, క్యాటరింగ్, బ్యూటీషియన్, ప్రింటింగ్, సౌండ్ సిస్టమ్, డెకరేషన్, టెంట్ హౌస్ల నిర్వహణ వంటి యూనిట్లు ఉన్నాయని అన్నారు..వ్యక్తిగతంగా మహిళలు ముందుకాస్తే ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా బ్యాంకు రుణం 2.5 లక్షల నుండి 3.5 లక్షలు అందిస్తారని, గ్రూప్‌ల వారీగా మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు 20లక్షలు అందిస్తారని అన్నారు.. జమ్మికుంటలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా అందరికీ నాణ్యమైన భోజనం అందిస్తూ సేవలందించాలని కోరారు..

### ఇందిరా మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగించుకోవాలి
### మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న - కోటి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగ పరుచుకోవాలని జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న -కోటి తెలిపారు..స్టార్ ఫుడ్ ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న - కోటి మాట్లాడుతూ జమ్మికుంటలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుతో మహిళలకు స్వయం సమృద్ధి లభిస్తుందని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మహిళలను కోటీశ్వరుని చేయాలని అటువంటి దృక్పథంతో ఏర్పాటు చేసిన కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమం అని అన్నారు..మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకం ఆర్థిక చేయూతనందించి ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. పథకం మహిళలు ఉపాధిని పొందుతూ ఇతరులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఈ సందర్భంగా సూచించారు.. ఈ కార్యక్రమంలో ఆర్పి విజయ, శివశక్తి మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు..

# దళితబంధు పై స్పష్టత ఇవ్వాలి





**జమ్మికుంట, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి**

శుక్రవారం హైదరాబాద్ లోని ప్రజా దర్బార్ ప్రజాపాలన కార్యక్రమానికి రెండవ విడత దళితబంధు నిధులు మంజూరు చేయాలనీ దళితబంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం నుండి సుమారు 300 మంది బాధితులు ప్రజాధర్బార్ లో దరఖాస్తు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 23న జరగబోయే కాబినెట్ సమావేశంలో దళితబంధు పై స్పష్టమైన ప్రకటన చేయాలనీ డిమాండ్ చేయడం జరిగిందన్నారు. గత 10 నెలలుగా అనేక కార్యక్రమాలు చేసిన కూడా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. గత నెల 16న ఖమ్మం జిల్లా చింతకానిలో దళితబంధు మంజూరు చేసిన ఉప-ముఖ్యమంత్రి మరీ.. హుజురాబాద్ నియోజకవర్గం వాళ్లకు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. క్యాబినెట్ మీటింగ్ లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దళితబంధు రెండవ విడత నిధులు ఎప్పుడు మంజూరు చేస్తారో స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళితులను ఏకం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి రాష్ట సభ్యులు కొగిలా మహేష్ పిచ్చయ్య హుజురాబాద్ సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్, కోలుగూరి నరేష్, ఇనుగాల బిక్షపతి, అకినాపెళ్ళి ఆకాష్, మహంకాళి రమేష్, సరిగొమ్ముల విజయ్, ఎల్కపల్లి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన

**జమ్మికుంట, అక్టోబర్18( ప్రజాజ్యోతి):**

ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే 9,10వ తరగతి విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధులనివారణ పై పద్మపాణి సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎన్ఎం సత్య,పి హెచ్ ఎన్ బాలసౌరీలు,పద్మపాణి సొసైటీ లింక్ వర్కర్ భోగం రాజు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది? ఎలా వ్యాపించదు?, మరి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని విద్యార్థులకు తెలపడం జరిగిందని తెలిపారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా సమాజంలో కలిసి జీవించాలని తెలిపారు. క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు చికిత్స గురించి, కండోమ్ యొక్క ఉపయోగం గూర్చి తెలుపడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్,ఏఎన్ఎం సత్య,పి హెచ్ ఎన్ బాలసౌరీలు,అంగన్వాడి పాఠశాల టీచర్ బీనవేని రాజమని,ఆశ కార్యకర్త ఉమ్మగోని రజిత,పాఠశాల టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు..



# శ్రమ దోపిడీకి గురైన కాంట్రాక్టు కార్మికులు

**- 36 రోజుల చివరి వేతనాన్ని ఎగగొట్టిన శుశి కంపెనీ**
**- వత్తాసు పలుకుతున్న సింగరేణి యాజమాన్యం**
**- మాజీ జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్**



**రామగిరి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** కాంట్రాక్ట్ కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేసి, 36 రోజుల చివరి వేతనాన్ని ఎగగొట్టిన శుశి కంపెనీ పై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఏంటో చెప్పాలని మాజీ జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ ప్రశ్నించారు. శుక్రవారం సెంటనరీ కాలనీలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందనీ, సింగరేణి సంస్థలోనీ కాంట్రాక్టు కార్మికులకు 5000 రూపాయల చొప్పున బోనస్ అందిస్తున్నామని గొప్పలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఎంతమందికి అందజేశారో చెప్పాలన్నారు. ఆర్జీ-2 లో ఓబి వెలికితీత పనులు నిర్వహించిన కోమటిరెడ్డి బ్రదర్స్ కి చెందిన శుశి హైటెక్ కంపెనీ 700 మంది కాంట్రాక్టు కార్మికులకు 36 రోజుల వేతననాన్ని, ఆర్జీ-3 లోని జేమ్కో కాంట్రాక్టు కార్మికులకు ఐదువేల రూపాయల చొప్పున అందాల్సిన బోనస్ నీ ఎగ్గోట్టి కార్మికుల పొట్ట కొట్టారన్నారు. ఓబీ వెలికితీత పనులు పూర్తి చేసిన 36 నెలలకు గాను, ఆ కంపెనీలో పనిచేసిన ప్రతీ ఒక్క కార్మికునికి నెలకు ఒక్కోరోజు చొప్పున 36 రోజుల వేతనాన్ని అందించాల్సి ఉండగా ఆ వేతనాలను సైతం ఏ ఒక్క కార్మికునికి ఇవ్వకుండా శుశి కంపెనీ నీ ఇక్కడి నుండి తరలించారన్నారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కంపెనీలతో కలిసి కార్మికులకు అన్యాయం చేస్తోందాన్నారు. కోమటిరెడ్డి కుటుంబం శుశీ కంపెనీ నే కాకుండా వీ9 అనే మరో పేరుతో సింగరేణిలో అజమాయిషీ కొనసాగించాలని యోచిస్తున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించి శుశి కంపెనీలోనీ 700 మంది కాంట్రాక్ట్ కార్మికులకు అందాల్సిన 36 రోజుల వేతనం, బోనస్ లను కంపెనీ యాజమాన్యంతో ఇప్పించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షుడు మ్యాదరవెన కుమార్ యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు తగరం శంకర్లాల్, దేవ శ్రీనివాస్, బుర్ర శంకర్ గౌడ్, గాజుల ప్రసాద్, రొడ్డ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, సైండ్ల సత్యం, కాట అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూపాయల ప్రమాద భీమా చెక్కును అందజేత

**- ఎస్.బి.ఐ. 'కార్పోరేట్ శాలరీ అకౌంట్' ధ్వారా రూ. కోటి ప్రమాద భీమా**



**రామగిరి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** సింగరేణి ఉద్యోగులు తమ ఎస్.బి.ఐ. బ్యాంకు అకౌంట్ ను 'కార్పోరేట్ శాలరీ అకౌంట్' గా మార్చుకొవడం ద్వారా కోటి రూపాయల ఉచిత ప్రమాద భీమా పొందవచ్చునని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోదావరిఖని రీజనల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్ అన్నారు. ఇటీవల ఓసిపీ -2 జరిగిన ప్రమాదంలో మరణించిన ఉప్పుల వెంకటేశ్వర్లు సతీమణి ఉప్పుల సరోజనకు కోటి రూపాయల ప్రమాద భీమా చెక్కును శుక్రవారం జీఎం కార్యాలయంలో అందజేశారు. సింగరేణి సీఎండి ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవతో సింగరేణి సంస్థ యాజమాన్యం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా సింగరేణి ఉద్యోగులు తమ అకౌంట్ ను 'కార్పోరేట్ శాలరీ అకౌంట్' గా మార్చుకోవడం ద్వారా కోటి రూపాయల ఉచిత ప్రమాద భీమా పొందవచ్చునని అన్నారు. దురదృష్టావశాత్తు ఉద్యోగులు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక చేయూతనివ్వడం కోసం ఈ ఒప్పందం చేసుకోవడం జరిగిందని అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-గోదావరిఖని రీజనల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సింగరేణి సంస్థ యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందం మేరకు సులభ పద్ధతిలో, 38 రోజుల వ్యవధిలోనే ఈ ప్రమాద భీమాను చెల్లించడం జరిగిందని తెలిపారు. గతంలో ఉన్న 40 లక్షల రూపాయల ప్రమాద భీమా, జూన్ నెలలో కోటి రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు. ఈ డబ్బును దుర్వినియోగం చేయకుండా కుటుంబ సభ్యుల అవసరం నిమిత్తం ఖర్చు చేయాలని కోరారు. కుటుంబ యజమానిగా మరణించిన ఉద్యోగి ఆశయాల మేరకు ఈ డబ్బును ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ. బ్రాంచ్ మేనేజర్ కె.రవీంద్ర, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం కార్యదర్శి గ్రంథి శ్రీనివాసరావు, ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జే.రాజశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి "ప్రణాళిక"



**రామగిరి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** గ్రామాల్లో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులు నిర్వాణకై మండలంలోని గ్రామాల్లో రోజువారీగా గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరం కీ గ్రామంలో చేపట్టాల్సిన పనుల గురించి జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆదేశాలతో ఎంపీడీవో శైలజా రాణి, ఈజీఎస్ సిబ్బంది టీఏ అఖిల, ఫీల్డ్ అసిస్టెంట్ ఎంజాలా సతీష్ తో కలసి శుక్రవారం మండలంలోని బుధవారం పేట గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో చెప్పట్టాల్సిన పనులను గ్రామస్థుల సమ్మతితో గుర్తించారు. గ్రామంలోని ఎల్ -8 (డి-83) కెనాల్ లో పూడిక తీత పనులు, చెరువులు, వైకుంఠ దామాలు, నాలాలు, కాందాకాలను గుర్తించినట్లు తెలిపారు. ఇదివరకు జిల్లా యూనిట్ గా తీసుకొని ప్రనులు చేపట్టగా, గత ఏడాది నుండి ఒక్కో గ్రామం యూనిట్ గా పనులు చేపడుతున్నారు. ఉపాధి హామీ పథకంలో ఒక ఊరుకు ఎక్కువగా.. మరో ఊరుకు తక్కువగా పనులు జరిగినట్లు వచ్చిన నివేదికల ప్రకారం ఉపాధి హామీ పనుల నిర్వహణలో స్వల్ప మార్పులు చేశారు.

**ఇతర పనులకే మొగ్గు.. :**

కేంద్రం ప్రతి ఏటా ఉపాధిహామీ కూలి పెంచుతున్నా.. కూలీలు మాత్రం ఉపాధి పనులపై ఆసక్తి చూపడం లేదు. గతంలో సాగునీటి వనరులు లేకపోవడంతో ఉపాధి పనులపై ఆసక్తి చూపేవారు. ప్రస్తుతం ఇతర పనులు చేతినిండా ఉండటంతో ఉపాధి పనులకు చాలామంది దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం రూ. 272 కూలి చెల్లిస్తున్నా.. చేసిన పనికి కొలతల ప్రకారం కూలి చెల్లిస్తుండటంతో గిట్టుబాటు కావడం లేదని దూరంగా ఉంటున్నారు. ఇతర పనులకు వెళ్తే రోజుకు రూ. 500 నుంచి రూ. 600 కూలి ఇస్తుండటంతో ఈజీఎస్ పనులకు వెళ్లడం లేదు.

## విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దు

**- మహిళా కమిషన్ సభ్యులు రేవతి, సుధాలక్ష్మి**



రామగిరి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి): అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కటూరి రేవతి, సుధాలక్ష్మి లు హెచ్చరించారు. రామగిరి మండలం సుందిళ్ళ గ్రామంలో పలు అంగన్వాడీ కేంద్రాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, కిషోర బాలలకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతను పరిశీలించారు. వీరి వెంట సూపర్వైజర్ అనిత, టీచర్లు తిరుపతమ్మ, చంద్రకళలు ఉన్నారు.

## గీతా మందిరం లలిత అమ్మవారి గుడిలో వాగ్దేవి క్లబ్ సభ్యుల కుంకుమ పూజ



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** వాసవి వాగ్దేవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెల పున్నమి రోజు కుంకుమ పూజ పేరుతో పున్నమి రోజున అమ్మవారి ఆలయాల్లో కుంకు పూజ నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్థానిక వీక్లీ మార్కెట్ లోని గీతా మందిరం లలితా అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజ నిర్వహించారు. కరీంనగర్ గీతా మందిరం విష్ణు సేవానందగిరి స్వామి పర్యవేక్షణ లో గురు స్వామి రాధాస్వామి సహకారం తో భక్తి ప్రపత్తులతో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా హెూమాన్ని నిర్వహించారు. ఈరోజు కోజాగర పౌర్ణమి మరియు వాల్మీకి జయంతి సందర్భంగా ఈ పూజ జరగడం విశేషమని స్వామీజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు మాడిశెట్టి ఉమాదేవి మాట్లాడుతూ అమ్మవారు చాలా శక్తి స్వరూపురాలని, అందుకే ఇక్కడ కుంకుమ పూజ చేశామని అన్నారు. అందరూ క్షేమంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయం వారు అందజేసిన అన్న ప్రసాదాన్ని సభ్యులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు మాడిశెట్టి ఉమాదేవి తో పాటు సభ్యులు మాధవి, తిరుపతమ్మ, నూనె పద్మ, రాజమణి, రూపశ్రీ, భారతి, నూనె శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఫిజికల్ ఛాలెంజ్డ్ పర్సన్ కార్తీక్ కు ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** ఓల్డ్ ఏజ్ హెూమ్ లో ఉంటున్న ఫిజికల్ ఛాలెంజ్డ్ పర్సన్ కార్తీక్ కు ఈమధ్య జరిగిన యాక్సిడెంట్లో ఒక కాలు రెండు చోట్ల విరిగి కార్తిక హాస్పిటల్లో ట్రీట్మెంటు తీసుకుంటున్నట్టు తెలిసి శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా బ్రాంచ్ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి, సెక్రటరీ ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఎలగందుల మునీందర్ కలిసి కార్తీక్ ను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగినది. పండ్లు ఇవ్వడం జరిగినది, ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా బ్రాంచ్ ఆపదలో ఉన్నవారికి ఎప్పుడైనా సహాయం చేయటానికి ముందుంటుందని చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీల పేరుతో పేద ప్రజలకు అన్యాయం చేయద్దు

**శాలపల్లి - ఇందిరానగర్ ప్రజలకు అండగా ఉంటా..**
**సీపీఐ నియోజకవర్గ యువ నాయకుడు కోడిగూటి ప్రవీణ్**



జమ్మికుంట, అక్టోబర్18( ప్రజాజ్యోతి): అర్హులైన నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లలో కాంగ్రెస్ కార్యకర్తలు గాని బిఆర్ఎస్ నాయకులు కానీ ఇందిరమ్మ కమిటీల పేరుతో అన్యాయం చేస్తే సహించేది లేదని సిపిఐ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ యువ నాయకుడు కోడిగోటి ప్రవీణ్ హెచ్చరించారు.. హుజురాబాద్ మండలంలోని ఇంద్రానగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాలపల్లి - ఇందిరానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇంటి స్థలం ఉండి గుడిసెలు, రేకుల షెడ్డు ఉన్న నిరుపేద కుటుంబాలకు న్యాయబద్ధంగా వారికి ఇందిరమ్మ ఇండ్లు రావాలని అలా కాకుండా కాంగ్రెస్ వీఆర్ఎస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ పేరుతో వారికి అన్యాయం చేస్తే సహించేది లేదని అలా ఏ పార్టీ నాయకులు చేసిన వారికి భవిష్యత్తులో ప్రజలు బుద్ధి చెప్తారని వారికి అండగా ఉంటానని ఈ సందర్భంగా హెచ్చరించారు..